RNI: TELTEL12215
https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :189 EDITOR: CHERUKU UPENDAR, DATE : FRIDAY 24 NOVEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 189 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 24 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## టార్గెట్ ప్రకాశ్‌రాజ్ ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



నగల వ్యాపారంతో ముడిపడి ఉన్న రూ.100 కోట్ల పోంజీ స్కీమ్‌లో నటుడు ప్రకాశ్‌రాజ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ కోసం సమన్లు పంపింది. కేసు దర్యాప్తులో భాగంగా విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. ఈ స్కీమ్‌ను నడుపుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొం టున్న తమిళనాడు

మిగతా 2లో

## అసెంబ్లీని గవర్నర్ వీటో చేయలేరు

- బిల్లు ఆమోదించకుంటే తిరిగి అసెంబ్లీకి పంపాలి
- ఎన్నికైన ప్రతినిధులదే నిజమైన అధికారం
- సుప్రీంకోర్టు తీర్పు




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

బిల్లులకు ఆమోదాన్ని నిలిపివేయటం ద్వారా గవర్నర్ శాసనసభను వీటో చేయలేరని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒకవేళ బిల్లుకు ఆమోదాన్ని నిలుపుదల చేయాలని గవర్నర్ నిర్ణయించుకుంటే, ఆ బిల్లును పునర్విచారణ కోసం శాసనసభకు తిరిగి పంపాల్సి ఉంటుందని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ఒక బిల్లుకు గవర్నర్ ఆమోదాన్ని నిలిపివేసిన తర్వాత తదుపరి చర్య ఏమిటనేది స్పష్టంగా పేర్కొనలేదనీ,

మిగతా 2లో

# తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని పాతర వేద్దాం

### టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

ముషీరాబాద్ - ప్రభాత సూర్యుడు



ముప్పై లక్షల మంది నిరుద్యోగులు ఈ కురుక్షేత్రంలో ముందు ఉన్నారని, వారంతా కలిసి కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపిచ్చారు. కేసీఆర్ బక్కోడు కాదు.. బకాసురుడని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదేండ్లలో సీఎం కేసీఆర్ అవినీతి అక్రమాలతో సంపాదించుకున్న వెయ్యి కోట్ల రూపాయలను జైల్‌లో వేసి కక్కిస్తామని తెలిపారు. చెర్లపల్లి జైలులోనే కేసీఆర్‌కు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తామని, ఆయనతోపాటు

మిగతా 2లో

## రాహుల్ గాంధీకి ఎన్నికల కమిషన్ నోటీసులు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఎలక్షన్ కమిషన్ (ఈసి) గురువారం నోటీసులు పంపింది. ప్రత్యర్థులపై నిర్ధారణ కాని ఆరోపణలు చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని ఇసి నోటీసులో పేర్కొంది. శనివారం సాయంత్రంలోగా వివరణనివ్వాల్సిందిగా పేర్కొంది. రాజస్థాన్‌లో మంగళవారం నిర్వహించిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై అనుచిత

మిగతా 2లో

## ధర్మ యుద్ధం చేసేందుకే బీజేపీకి మద్దతు

### -ఎన్నికల ప్రచార సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

సూర్యాపేట - ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ఫెయిలయిందని ప్రభుత్వమే చెప్పిందని, రైతులకు ఉపయోగం లేని ఈ ధరణిని ఎత్తివేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థులను

మిగతా 2లో



## నేడు తెలంగాణకు ప్రియాంకా గాంధీ..

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఏఐసీసీ నేత ప్రియాంక గాంధీ ఇవాళ హైదరాబాద్ రానున్నారు. రెండ్రోజుల పాటు ప్రియాంక రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు పాలకుర్తిలో, 1.30 గంటలకు హుస్నాబాద్, సాయంత్రం 3 గంటలకు కొత్తగూడెం ప్రచార సభలలో ఆమె పాల్గొంటారు. కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు మద్దతుగా కూడా ప్రియాంక గాంధీ ప్రచారం చేస్తారు. రాత్రికి ఖమ్మంలో బస చేస్తారు. 25వ

మిగతా 2లో



## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..!




హైదరాబాద్- ప్రభాత సూర్యుడు : ఇందిరమ్మ రాజ్యమంటే ఇష్టం లేని పెళ్లి చేసుడు కాదంటే కాల్చి చంపుడేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీదేననీ, ఆ పార్టీ కారణంగానే తెలంగాణ అరిగోసలు పడ్డదని తెలిపారు. అలాంటి రాజ్యం మళ్లీ తెస్తామని ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే చెబుతున్నారనీ, అంత ఇష్టంగా ఉంటే కర్ణాటకలో అలాంటి పాలన చేసుకోవాలే తప్ప తెలంగాణకు అక్కర్లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అంటే నెర్రలు వేసిన భూములు, విద్యుత్ కోతలు, రైతుల ఆత్మహత్యలు, మహబూబ్‌నగర్ అంటే వలసలు, నల్లగొండ అంటే ఫ్లోరోసిస్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లలో కోవిడ్-19 కారణంగా రెండేండ్లు, ఎన్నికలకు మరో ఏడాది పోనూ నికరంగా పాలించిన ఆరున్నరేండ్లలో తెలంగాణ ముఖచిత్రం మారిందని తెలిపారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని భర్తీ చేశారు..? అని

మిగతా 2లో

# మోసగాళ్ల మాటలు వింటే మోసపోతాం

### ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు

మత కల్లోలాలను సృష్టిస్తూ బీజేపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని, ప్రజలు ఆ పార్టీని దేశం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని సీఎం కేసీఆర్ అన్నారు. తాను బతికున్నంత కాలం తెలంగాణలో సెక్యులర్ పాలనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. తనకు హిందూ ముస్లింలు రెండు కండ్లలాంటి వారన్నారు. కాంగ్రెసోళ్లు ధరణిని తీసి పెట్టేది.. భూమాత కాదు.. భూ 'మేత' అని విమర్శించారు. తెలంగాణ తెచ్చింది.. 24 గంటల కరెంటు ఇచ్చింది.. ఇంటింటికీ మంచినీళ్లు తెచ్చింది.. కేసీఆర్‌యేనని తెలిపారు. "ఎనుకటికీ ఎవరో అన్నరట.. మీరు మొత్తం వంటలు తయారు చేసి పెట్టుండ్రి.. యాల్లకు నేనొచ్చి వడ్డిస్తానని.." కాంగ్రెసోళ్ల పరిస్థితి ఇప్పుడు అట్లుందని సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ మాట్లాడారు.




జహీరాబాద్‌కు మాజీమంత్రి మహమ్మద్ ఫరిదోద్దీన్ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయన తనకు కుటుంబ మిత్రుడని.. అందుకే అతని కుమారుడిని ఇండిస్టియల్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించామన్నారు. ఇప్పటికే జహీరాబాద్‌ను అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూ.12 వేల కోట్లతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని చాలామందికి కర్నాటక నుంచి బంధుత్వాలు ఉంటాయి కనుక.. అక్కడి పాలనకు, ఇక్కడి పాలనకు బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారింజ ప్రాజెక్ట్ అభివృద్ధి, సంగమేశ్వర

మిగతా 2లో

## టార్గెట్ ప్రకాశ్‌రాజ్ ఈడీ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

లోని తిరుచ్చికి చెందిన ప్రణవ్ జ్యువెలర్స్‌కు ప్రకాశ్‌రాజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. పోంజీ స్కీమ్‌లో రూ. 100 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణ లతో చెన్నైతో సహా తమిళనాడు, పుదుచ్చేరిలోని పలు ప్రాంతాల్లో శాఖలను కలిగి ఉన్న ఆభరణాల గొలుసు శాఖలు, యజమానుల ఇండ్లపై ఈడీ దాడులు చేసింది. ఈ నగల వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న నటుడు ప్రకాశ్‌రాజ్ ఈ విషయంపై ఇంకా ప్రకటన ఇవ్వలేదు. ప్రణవ్ జ్యువెలర్స్ నిర్వహిస్తున్న దుకాణాలు అక్టోబర్‌లో మూసివేయబ డ్డాయి. ఫిర్యాదుల ఆధారంగా తమిళనాడులోని తిరుచ్చిలో జ్యువెలర్స్ యజమాని మధన్‌పై కేసు నమోదైంది. ఈ నెల ప్రారంభంలో యజమాని, అతని భార్యపై లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి. ప్రణవ్ జ్యువెలర్స్ అధిక రాబడిని అందించే గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ పేరుతో రూ.100 కోట్లు వసూలు చేసిందని రెండ్రోజుల క్రితం ఈడీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. రాబడులు కార్యరూపం దాల్చకపోవడమే కాకుండా, ఇన్వెస్ట్ చేసిన మొత్తాన్ని కూడా పెట్టుబడిదారులకు తిరిగి ఇవ్వలేదని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. నటుడు ప్రకాశ్‌రాజ్ గత కొన్నేండ్లుగా కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా తన గళాన్ని వినిపస్తున్నారు. మోడీ సర్కారు విధానాలను అనేక సందర్భాల్లో ఆయన విమర్శిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ప్రకాశ్‌రాజ్‌ను టార్గెట్ చేయటం గమనార్హమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### అసెంబ్లీని గవర్నర్
## వీటో చేయలేరు

(మొదటిపేజీ తరువాయి)

కాబట్టి దీనిపై కోర్టు స్పష్టీకరణ ముఖ్యమైనదని తెలిపింది.

ఆర్టికల్ 200 ప్రకారం, బిల్లులపై గవర్నర్‌కు మూడురకాల చర్యలు ఉంటాయి. ఆమోదించడం, ఆమోదాన్ని నిలిపివేయడం లేదా రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం. ఆర్టికల్ 200లోని నిబంధన ప్రకారం, గవర్నర్ పునర్విచారణ అవసరమయ్యే అంశాల సందేశంతో పాటు.. బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపొచ్చు. సవరణలతో లేదా లేకుండా బిల్లును సభ మళ్లీ ఆమోదించినట్లయితే, అప్పుడు గవర్నర్ ఆమోదం పొందవలసి ఉంటుంది. ఒకవేళ ఆమోదం నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటిస్తే గవర్నర్ బిల్లును తిరిగి అసెంబ్లీకి పంపిస్తారా లేదా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది. తమిళనాడులో ఇటీవల ఈ పరిస్థితి తలెత్తింది. అక్కడ కొన్ని బిల్లులను గవర్నర్ ఆమోదం తెలపకుండా నిలిపివేశారు. గవర్నర్ ఆ బిల్లులను అసెంబ్లీకి తిరిగి పంపలేదు. బిల్లులపై తమిళనాడు గవర్నర్ ఆమోదం తెలపకపోవటంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. గవర్నర్ ఆమోదం నిలిపివేసిన తరువాత బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపగలరా? లేదా అనే దానిపై సుప్రీంకోర్టు ఆలోచించింది.

పంజాబ్ గవర్నర్‌పై ఆ రాష్ట్రం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు తన తీర్పు నిచ్చింది. "ఆర్టికల్ 200 ప్రకారం ఆమోదాన్ని నిలిపివేయాలని గవర్నర్ నిర్ణయించినట్లయితే, బిల్లును పునర్విచారణ కోసం రాష్ట్ర శాసనసభకు పంపే మొదటి నిబంధనలో సూచించిన అంశాన్ని కొనసాగించాలి. మరో మాటలో చెప్పాలంటే, ఆర్టికల్ 200లోని మొదటి నిబంధన ప్రకారం గవర్నర్ స్వీకరించే చర్యను తప్పనిసరిగా అన్వేషించాలి" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెలువరించిన తీర్పులో పేర్కొంది. అటువంటి వివరణను స్వీకరించకపోతే, గవర్నర్ ఆమోదాన్ని నిలుపుదల చేస్తున్నట్టు చెప్పడం, శాసన ప్రక్రియను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడుతుందని తీర్పు పేర్కొంది. గవర్నర్ సింబాలిక్ హెడ్ మాత్రమేనని, ఎన్నికైన ప్రతినిధులదే నిజమైన అధికారమని తీర్పులో పేర్కొంది. గవర్నర్ రాష్ట్రానికి ఎన్నుకోబడని అధిపతి అని, రాష్ట్రం చేసే సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఆయన రాజ్యాంగ అధికారాలను ఉపయోగించలేరని కోర్టు పునరుద్ఘాటించింది. "గవర్నర్, రాష్ట్రానికి ఎన్నికకాని అధిపతిగా, కొన్ని రాజ్యాంగపరమైన అధికారాలను అప్పగించారు. అయితే, రాష్ట్ర శాసనసభల సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఈ అధికారాన్ని ఉపయోగించలేరు" అని తీర్పులో పేర్కొంది. "పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు నిజమైన అధికారం ఉంటుంది. రాష్ట్రాలలో, కేంద్రంలోని ప్రభుత్వాలు రాష్ట్ర శాసనసభ సభ్యులు, సందర్భానుసారంగా పార్లమెంట్ సభ్యులను కలిగి ఉంటాయి. మంత్రివర్గం రూపంలో ప్రభుత్వం శాసనసభకు జవాబుదారీగా ఉంటుంది. రాష్ట్రపతి నియమించిన వ్యక్తిగా గవర్నర్ నామమాత్రపు రాష్ట్ర అధిపతి" అని తెలిపింది.

## ధర్మ యుద్ధం చేసేందుకే బీజేపీకి మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. బీజేపీకి మద్దతుగా గురువారం కొత్తగూడెం, సూర్యాపేట ఎన్నికల ప్రచార సభల్లో పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ఆంధ్రాలో రౌడీలు, గుండాలను ని చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల మంది కౌలు రైతులు ఉంటే.. లేరని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం పాలకులపై ఉందని తెలిపారు. అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టే జరుగుతుందని, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలు అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పారు. ఎకరం భూమి రూ.100 కోట్లు అయిందని చెప్పారు.

**నీళ్లు, నిధులు, నియామకాలు సాధనే జనసేన లక్ష్యం**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. నీళ్ళు, నియామకాలు, నిధులు సాధనకు జనసేన పాటుపడుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో తమ్ముడు సినిమా విజయవంతానికి వచ్చినప్పుడు ఫ్లోరోసిస్ బాధితులను చూడగానే తన మనసు కలచి వేసిందన్నారు. అదే 2008లో జనసేన పార్టీ స్థాపనకు మూల కారణమైందన్నారు. 2009లో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ గ్రామాల్లో తిరిగి వాటర్ ప్లాంట్స్ పెట్టేందుకు ముందుకు వస్తే స్థానిక రాజకీయ శక్తులు అడ్డుకున్నాయని విమర్శించారు. తనపై ఎక్కువగా ప్రభావం చూపింది గద్దర్ మాటలేని చెప్పారు.

# తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీనీ పాతర వేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్, కవిత, హరీశ్‌రావు లకు చోటు ఉంటుందని జోస్యం చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గాల్లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. దుబ్బాక అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వరకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే దుబ్బాకకు రావాల్సిన నిధులు సిద్దిపేటకు తీసుకువెళ్తున్నప్పుడు ముత్యంరెడ్డి హయాంలోనే తిరిగి దుబ్బాకకు నిధులు సమకూర్చి ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేశాడని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తామంటే తాము చేశామని చెప్పుకుంటూ నేడు దుబ్బాక ప్రజల ఓట్ల కోసం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను బోంద పెడితే రూ.4000 పింఛన్ ఇస్తామన్నారు. పదేండ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, పైగా వెయ్యి ఎకరాల్లో ఫామ్‌హౌజ్, పంజాగుట్టలో 15 వందల ఇండ్లు కట్టుకున్నాడని ఆరోపించారు. మల్లన్న సాగర్ బాధితులు, ఈ ప్రాంత రైతుల సమస్యల మీద సుప్రీంకోర్టు వరకు వెళ్లి కోట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తామని, పీజీ కాలేజీ, చేనేత కార్మికులకు పవర్ లూమ్స్ తీసుకొస్తామని, కేసీఆర్ చదివిన కామారెడ్డిలో చేనేత కార్మికుడికి ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన సభలో రేవంత్ మాట్లాడుతూ.. హుజూరాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని తనతో పాటు కోదండరామ్, బల్మూరు వెంకట్ వచ్చారని చెప్పారు. ఇవి ఆశామాషీ ఎన్నికలు కాదని.. రాజరికపు పాలన ఉండాలా వద్దా అనే అంశాన్ని తెల్చనున్న ఎన్నికలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే దేశ మాజీ ప్రధాని పీవీ జిల్లా అని గుర్తుచేసుకున్నారు. దొంగ ఏడ్పు ఏడ్చి గెలిచిన ఈటల రాజేందర్.. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందేనని ఆరోపించారు. ఈటల రాజేందర్ ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత తట్టెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. హైదరాబాద్ ముషీరాబాద్‌లోని కవాడిగూడ డివిజన్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద నుంచి గాంధీనగర్, బోలక్‌పూర్, సాగర్ లాల్ హాస్పిటల్, ఫిష్ మార్కెట్, రాంనగర్ చౌరస్తా వరకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రేవంత్ రోడ్‌షో నిర్వహించారు.

# మోసగాల్ల మాటలు వింటే మోసపోతాం

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. పటాన్‌చెరు ప్రాంతానికి మెట్రోరైలు వస్తుందన్నారు. మహేశ్వరం, వికారాబాద్‌లలో జరిగిన సభల్లో కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రతి రోజు మంత్రి సబితమ్మ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తున్నారని, భూదేవికి ఉన్నంత ఓపిక ఆమెకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాల వల్లే భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని, ఆ సమస్య పరిష్కారం కోసం వంద కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఎస్‌ఎన్‌డీపీ నిధులతో నాలాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోట్లాది రూపాయలతో చెరువుల అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు ఇంటింటికీ తాగునీటిని అందించినట్టు చెప్పారు. మంత్రి కృషితోనే కందుకూర్‌లో మెడికల్, లా జూనియర్, డిగ్రీ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. పాక్స్‌ఖాన్ కంపెనీ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్రం మనకైంది.. మన పైసలు మన దగ్గరే ఉంటున్నయి కాబట్టి అభివృద్ధి అంతా సాధ్యమైతావుందని తెలిపారు. రైతుల భూములు అన్యాక్రాంతం కావొద్దని, ఎవరు పడితే వారు పేర్లు మార్చొద్దని ధరణిని తెచ్చామన్నారు. ఎవరి చేతుల్లో ఈ రాష్ట్రం ఉంటే మంచిదో ఆలోచించి వజ్రాయుధం లాంటి ఓటును సద్వినియోగం చేసుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఎప్పుడూ ఓటు బ్యాంకుగానే చూసిందన్నారు. గత కాంగ్రెస్ పదేండ్లలో మైనార్టీల కోసం రూ.2000 కోట్లను మాత్రమే ఖర్చు చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో రూ.12,000 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

# రాహుల్ గాంధీకి ఎన్నికల కమిషన్ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేశారంటూ బిజెపి చేసిన ఫిర్యాదు మేరకు ఈ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ ర్యాలీలో అవమానకరమైన పదాలను ఉపయోగించారని, పలు ఆరోపణలు చేశారని బిజెపి ఫిర్యాదులో ఆరోపించింది.

ఒక సీనియర్ నేత ఇటువంటి పదాలు వినియోగించడం తగదని ఫిర్యాదులో పేర్కొంది. "మోడీ కొన్ని సార్లు టివిలో కనిపిస్తారు.

హిందూ– ముస్లిం అని మాట్లాడతారు. ఒక్కోసారి క్రికెట్ మ్యాచ్‌కు వెళతారు. ఇండియా క్రికెట్ టీమ్ వరల్డ్ కప్ గెలిచేది కానీ 'చెడ్డ శకునం' కారణంగా మ్యాచ్ ఓడిపోవాల్సి వచ్చింది" అని రాజస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

# నేడు తెలంగాణకు ప్రియాంకా గాంధీ..

(మొదటిపేజీ తరువాయి)

తేదీన ఉదయం 11 గంటలకు పాలేరు, 1.30 గంటలకు సత్తుపల్లి, 2.40 గంటలకు మధిర ప్రచార సభలలో ప్రియాంక పాల్గొంటారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు చేరుకొని గన్నవరం ఎయిర్? పోర్టు నుంచి దిల్లీకి బయల్దేరతారు. ఈ నెల 27వ తేదీన మరోసారి రాష్ట్రానికి ప్రియాంక గాంధీ రానున్నారు. అనంతరం రెండ్రోజుల పాటు ప్రచారంలో పాల్గొంటారు. మరోవైపు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇవాళ, రేపు రెండు రోజులు తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఆయన బెంగుళూరు నుంచి ఈ ఉదయం హైదరాబాద్ చేరుకుంటారు.

మధ్యాహ్నం 12 గంటలకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. అక్కడ నుంచి వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్ నియోజకవర్గాల్లో ప్రచార సభల్లో పాల్గొంటారు. రాత్రికి అంబర్ పేట నియోజక వర్గం కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు. 25న హైదరాబాద్‌లోని పలు నియోజక వర్గాలలో రోడ్ షోలు, కార్నర్ సమావేశాలు నిర్వహించనున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..!

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ప్రశ్నించారు. తెలంగాణ జనాభా 4 కోట్లుండగా, పదేండ్ల కాలంలో 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేసినట్టు కేటీఆర్ తెలిపారు. రాజస్థాన్‌లో ఎనిమిదిన్నర కోట్ల జనాభా, గుజరాత్‌లో ఆరు కోట్ల జనాభా ఉన్నప్పటికీ ఆ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. అలాంటి పార్టీల నాయకులకు బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలతో వెబ్ సైట్‌లో పెట్టామనీ, అవి వాస్తవాలు కాదని చెప్పే దమ్ముందా? అని కాంగ్రెస్, బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. ప్రయివేటు రంగంలో లక్షల ఉద్యోగాలు సృష్టించి, ఉపాధి కల్పించామని కేటీఆర్ తెలిపారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ పెంచామనీ, పేదరికాన్ని తగ్గించామనీ, వేగంగా వికేంద్రీకరణ చేశామని కేటీఆర్ తెలిపారు. ధాన్యం దిగుబడి, పంటల విస్తీర్ణం పెరిగిందన్నారు. ఇంటింటికి తాగునీరు సరఫరా అవుతుందన్నారు. చెరువుల పునరుద్ధరణ, పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపం మారిందని చెప్పారు. మత్స్యసంపద పెరిగిందన్నారు. కాళేశ్వరం పూర్తి చేశామనీ, మరో ఏడాదిలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు వంటి పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టకుండానే అమలు చేసినట్టు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమవుతామని, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌తో ప్రజలు ఆగమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు.

తెలంగాణకున్న ఒకే ఒక గొంతు కేసీఆర్ అని, ఆయన్ను తెలంగాణ దాటి రాకుండా చూసుకోవాలన్నదే రాహుల్ గాంధీ, మోడీ కుట్ర అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతుందని, ఒక్క ఛాన్స్ కాదు 11 ఛాన్సులు ఇచ్చిన జిల్లాలో ఫ్లోరోసిస్, సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించలేదన్నారు.

తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.12వేల కోట్లతో ప్రాజెక్టుల నిర్మాణం, జిల్లాలో ఫ్లోరోసిస్ నిర్మూలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అసైన్డ్ భూమి పట్టాదారులకు హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, లిఫ్టులు పూర్తి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

చిన్న శంకరంపేట్ -ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో కచ్చితంగా రాష్ట్రం బాగుపడుతుందని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు భార్య శివాని అన్నారు. చిన్న శంకరంపేట మండలంలోని గవలపల్లి, అగ్రహారం ,జంగరాయి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో జంగరాయికి చెందిన మాజీ సర్పంచ్ వడ్ల శోభ శ్రీనివాస్, గవ్వలపల్లి ప్రస్తుత సర్పంచ్ మంగ యాదవరావు మరియు వార్డు మెంబర్లు మైనంపల్లి



శివాని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం తో కాంగ్రెస్ కండువా కప్పి ఆమె పార్టీలకు ఆహ్వానించడం జరిగింది. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా వేర్వేరు గా నిర్వహించిన కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్సేనని , కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే వచ్చే లాభాల గురించి పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి, యాదవరావు, మాజీ సర్పంచ్ ఎడ్ల కిష్టయ్య, ఉప సర్పంచ్ జీవన్, నాయకులు మేడి గణేష్ ముదిరాజ్, ఎర్రి కుమార్ ముదిరాజ్, రమేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం- ప్రభాత సూర్యుడు:** శాసనసభ ఎన్నికలలో భాగంగా యాచారం మండలంలోని గడ్డ మల్లయ్య గూడ ,గున్ గల్ , మొగుళ వంపు, యాచారం ,గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రమాదకరమైన ఫార్మాసిటీని రద్దు చేయాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని అన్నారు. ఫార్మాసిటీ వద్దని ఉద్యమాలు నడిపించిన రైతులపై కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజులలో అమలు చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదవారికి అండగా నిలుస్తుందని, పేదలకు న్యాయం జరుగుతుందని, మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, 5వందలకే వంటగ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు ఏడాదికి 15000వేల రూపాయలు, ప్రతి కుటుంబానికి ప్రతి నెల200 యూనిట్లు ఉచితం, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు లక్షల రూపాయలు, విద్య భరోసా కార్డు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ , కోదండ రెడ్డి,గజ్జి రామకృష్ణ, మచ్చ లక్ష్మణ్, శ్రీనివాస్ నాయక్, నాయిని సుదర్శన్ రెడ్డి, ఉప్పల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వం తెచ్చింది

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం - ప్రభాత సూర్యుడు:** ఎన్నికల్లో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి పరిధిలో పలు వార్డులలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందించి దేశంలోనే నెం.1రాష్ట్రంగా పేరుగాంచిందని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చానని మంచి రెడ్డి వివరించారు. నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడుగానే ఉంటానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అత్యధిక నిధులు తీసుకువచ్చి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటిలో ఉన్న అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చి హడావుడి చేసే కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని తెలిపారు. ఈనెల 30 తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మంద సుధాకర్ , యాచారం రవీందర్ , చిన్న , దండం రామిరెడ్డి , బుర్ర రమేష్ (టిల్లు) శంకరయ్య , వేణు, మహేందర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీనుబాబు

- పాండవుల బేరి కాడ కొబ్బరి కాయ కొట్టి ప్రచారం ప్రారంభం
- డప్పు సప్పుల్లతో కోలాటం బృందాలతో దుద్దిళ్ళ శ్రీనుబాబుకు ఘన స్వాగతం గ్రామస్తులు

**కాటారం- ప్రభాత సూర్యుడు:** మండలంలోని శంకరాంపల్లి గ్రామంలో ప్రచారంలో భాగంగా యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీనుబాబు మాట్లాడుతూ....గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్లు రాలేదని,మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుతున్నారు.శంకరాంపల్లి గ్రామానికి అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ ప్రభత్వా హ యాంలోనే అని, ప్రతిపక్షంలో ఉన్న కాని శ్రీధర్ బాబు ఉన్న నిధులలో పెద్దా ఎత్తున ఈ గ్రామానికి నిధులు కేటాయించారు.ప్రతి సంక్షేమ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్త లు, అభిమానులు, యూత్ నాయకులు, మహిళ నాయకురాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లోక్‌సభ నిబంధనల్లో మార్పులు



**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు:** లోక్‌సభ నిబంధనల్లో మార్పులు చేశారు. ఇకనుంచి ఎంపీల వ్యక్తిగత సహాయకులు, కార్యదర్శులు.. డిజిటల్ సంసద్ పోర్టల్, యాప్‌ను యాక్సెస్ చేయడానికి వీలుండదు. సభలో ప్రశ్నలకు సమాధానం ఇచ్చేవరకు ఎంపీలు అడిగిన ప్రశ్నల తాలూకూ సమాధానాలు బయటకు రాకూడదని లోక్‌సభ ఈ మేరకు పేర్కొంది. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణ, ఓ వ్యాపారవేత్తకు లోక్‌సభ వెబ్‌సైట్ లాగిన్ యాక్సెస్ ఇవ్వడంపైనా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ఈ వ్యవహారంతో లోక్‌సభ పై మార్పులను చేసింది. మహువా మొయిత్రా తన అధికారిక ఈమెయిల్ పాస్‌వర్డ్‌ను బయటివ్యక్తులకు షేర్ చేయడం నేరపూరితమైనదని ఎథిక్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ లాగిన్ వివరాలు ఇచ్చినట్టు మొయిత్రానే స్వయంగా అంగీకరించారు. అయితే తాను పార్లమెంట్‌లో అడగాల్సిన ప్రశ్నలు టైప్ చేయడానికి మాత్రమే ఆ వివరాలు ఇచ్చాననీ, ఓటీపీ తనకే వస్తుందని తెలిపారు. తాను నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించానంటూ విమర్శలను తోసిపుచ్చారు. ఇదిలా ఉంటే.. ఈ మార్పుల నేపథ్యంలో బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ట్విటర్ వేదికగా స్పందించారు. 'లోక్‌సభ నిబంధనల ప్రకారం.. గోప్యత అంటే ఆ సమాచారం ఎంపీకి మాత్రమే పరిమితం కావాలి. ఎంపీ ప్రశ్న అడిగినప్పుడు.. పార్లమెంట్ ప్రారంభం కావడానికి గంట ముందే వారికి సమాధానం వస్తుంది. ఈ సమాధానాలు స్టాక్ మార్కెట్, సంస్థలు, జాతీయ భద్రతపై ప్రభావం చూపుతాయి' అంటూ తన ట్వీట్‌లో మొహువాపై విమర్శలు చేశారు.

### జమ్ము కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో

# పాకిస్తాన్ కీలక ఉగ్రవాది మృతి



**శ్రీనగర్ - ప్రభాత సూర్యుడు:** జమ్ము కాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో గత 24 గంటలుగా కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో గురువారం పాకిస్తాన్ కీలక ఉగ్రవాది మరణించాడు. మృతుడు అత్యున్నత శిక్షణ పొందిన లష్కరే తొయిబా (ఎల్ఇటి) ఉగ్రవాది, పేలుడు పదార్థాల తయారీలో నిపుణుడైన క్వారీగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కలాకోట్‌లోని బాజీ మాల్ వద్ద ఎన్‌కౌంటర్ ప్రదేశంలో భద్రతా దళాలు ఓ ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించినట్లు రక్షణ దళాలు తెలిపాయి. గురువారం ఉదయం కూడా శానిటైజేషన్ తిరిగి ప్రారంభమైందని పేర్కొన్నాయి.

పాకిస్థాన్‌కు చెందిన క్వారీ.. పాక్ – ఆఫ్ఘన్ సరిహద్దుల్లో శిక్షణ పొందాడని, లష్కరే తోయిబాలో టాప్ ర్యాంకు కలిగిన నేతని జమ్ము డిఫెన్స్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పిఆర్ఓ)తెలిపారు. గత ఏడాది కాలంగా తన బృందంతో కలిసి రాజౌరీ– పూంచ్‌లో ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని, డాంగ్రీ, కాండీ దాడుల వెనుక సూత్రధారి అని పేర్కొన్నారు. గుహల్లో నక్కి ఉగ్రకార్యకలాపాలు నిర్వహించడంలో నిపుణుడని, శిక్షణ పొందిన స్నైపర్ కూడా అని పేర్కొన్నారు. రాజౌరీలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు సైనికులు మరణించిన సంగతి తెలిసిందే.

గత ఆదివారం నుండి కలాకోట్‌లోని అడవుల్లో భద్రతా బలగాలు గాలిస్తున్నాయని ఆర్మీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉగ్రవాదుల కదలికలపై నిర్దిష్ట నిఘాతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. బుధవారం ఉదయం ఉగ్రవాదులను గుర్తించామని, వారితో భీకర కాల్పులు జరిగాయని చెప్పారు.

### పెద్దపల్లిలో తలపెట్టిన ఏనుగు శంఖారావ సభకు

# తరలిన బిఎస్పి నాయకులు, కార్యకర్తలు

- జెండా ఊపి ప్రారంభించిన బిఎస్పి పార్టీ నాయకులు సిరికొండ రాకేష్
- తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్య సాధనకు పెద్దపల్లి వేదిక కానుంది
- రానున్న ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారధ్యంలో దాసరి ఉష విజయఢంకా మోగిస్తుందని వెల్లడి



**కాల్వ శ్రీరాంపూర్- ప్రభాత సూర్యుడు:** పెద్దపల్లి లోని తలపెట్టిన ఏనుగు శంఖారావ సభకు బహుజన సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయవతి, ఎంపీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్, బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర బిఎస్పి కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ తదితర ప్రముఖులు రానున్న నేపథ్యంలో బిఎస్పి పార్టీ నాయకులు సిరికొండ రాకేష్ నేతృత్వంలోని మహిళ నాయకులు, కార్యకర్తలు పెద్దపల్లికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిరికొండ రాకేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో బిఎస్పి అధికారమే లక్ష్యంగా బెహెన్జీ కుమారి మాయవతి తోపాటుగా పలువురు ప్రముఖులు రాకతో పెద్దపల్లిలో దాసరి ఉష గెలుపు మరోసారి సునాయాసంగా మారిందని తెలపటానికి ఉదాహరణ చెప్పవచ్చును అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి గెలుపు ఖాయంమైదని ఆ దిశగానే రాష్ట్ర అభివృద్ధి సాగుతుందని, ప్రజలంతా బిఎస్పి వైపే ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు తమ ఉనికిని కాలిపోయి ఈరోజు మేనిఫెస్టోలో హామీల పేరుతో మోసం చేస్తున్నారని దీనిని ప్రజలను గమనించాలని కోరారు. ప్రతి వాడ,ప్రతి గ్రామం నుండి మొదలు పట్టణాల వరకు అభివృద్ధి జరగాలంటే అది బహుజన రాజ్యాధికారంలోనే సాధ్యమౌతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసింది

### - బిజెపి బోథ్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సోయం బాపూరావు

**తలమడుగు - ప్రభాత సూర్యుడు:** ఎన్నికల ప్రచారంలో భాగంగా తలమడుగు మండలంలోని కజ్జర్ల, దేవాపూర్, లచ్చం పూర్, పల్లి కే.పల్లి బి,బరంపూర్, అర్లికే, రుయ్యాడి, తలమడుగు, సుంకిడి, ఖోడద్ గ్రామాలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ బోథ్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావు, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావుతో కలిసి గ్రామాలలో తిరు గుతూ.... బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని, ఆయా గ్రామాల ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావు మాట్లా డుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోస పోవద్దని , ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల బిజెపి పార్టీ కన్వీనర్ బోనగిరి స్వామి, మండల ఉపాధ్యక్షులు నక్క దానంజయ్ రైల్వే బోర్డు మెం బెర్ జీవి రమణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్, శశికాంత్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, కిష్టారెడ్డి ,రవీణ్, కైలాష్, బొమ్మిని అశోక్, రావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మీ ఓటుకు తగిన న్యాయం జరగాలంటే
# బీఆర్ఎస్ పార్టీకి ఓటు వెయ్యండి

- కేరిమెరి మండలంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మీ
- అవకాశ వాదులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మకండి
- మీకు అపద వస్తే అండగా ఉంటా..మీ సేవకురాలిగా పని చేస్తా...



**ఆసిఫాబాద్- ప్రభాత సూర్యుడు:** కేరిమెరి మండలంలో ప్రచారం నిర్వహించిన కోవా లక్ష్మి గ్రామాల ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న విధి,విధానాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు వివరించి, మీ ఆశీర్వాదంతో నవంబర్ 30 పోలింగ్ రోజున ఓటింగ్ మిషన్ లో సీరియల్ నెంబర్ 4వ నెంబర్ సీరియల్ లో నా పేరు,నా ఫోటో,కారు గుర్తు పక్కపక్కనే ఉంటాయి.కారు గుర్తు పక్కన ఉన్న నీలం కలర్ బటన్ నొక్కి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కేరిమెరి ఎంపీపీ పెందోర్ మోతిరామ్, జడ్పీటీసీ ద్రుర్పదా బాయి,బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు మర్సకోల సరస్వతి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి..
## - కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



**చందుర్తి - ప్రభాత సూర్యుడు:** మండలంలోని మాల్యాల, లింగంపేట, చందుర్తి, రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డి పల్లె, నర్సింగపూర్ గ్రామాలల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మీ మధ్య ఉంటూ మీ కష్ట సుఖల్లో పాలు పంచుకొంటూ ఉన్నాని అన్నారు.. మాల్యాల గ్రామాన్ని దత్తత తీసుకున్నానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే మాల్యాల గ్రామానికి ఎం చేసారని ప్రశ్నించారు..

పది ఏండ్ల అధికారంలో ఉండి జోగపూర్ మాల్యాల ,చందుర్తి మోత్కూరావుపేట రోడ్డు కూడా చేయలేదని అన్నారు..ఆనాడు వైస్ రాజశేఖర్రెడ్డి ని మాల్యాల గ్రామానికి తీసుకోవచ్చి 1737 కోట్లతో సాగు నీరు కోసం ఇక్కడి ప్రాంతం కోసం కేటాయించిన విషయం గుర్తు చేశారు..కరెంట్ పై బిఆర్ఎస్ వారు చేసే దృష్ప్రచారం నమ్మకండి అన్నారు..మహిళలను లక్షాధికారులను చేయాలని ఆనాడు ఐకేపీ సెంటర్ ల ద్వారా వడ్ల కొనుగోలు ప్రారంభం చేశామన్నారు..గత కాంగ్రెస్ హయాంలో రైతులకు ఒక్క కిలో కుడా ఎక్కువగా కట్ చేయలేదని కానీ నేడు ఒక్క సంచి పై 3 నుండి 4 కీలోలు తాలు తప్పా పేరుతో రైతులను నిలువు దోపిడీ చేసారని దుయ్యబట్టారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు..నియోజకవర్గ సమస్యలు తెలిసిన వాడిగా చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్ననని అన్నారు.అధికార పార్టీ వారు డబ్బు సంచులతో వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు..మీరు ఒక్కసారి ఆశీర్వదిస్తే ఐదు సంవత్సరాలు మీ సేవ చేసుకుంటానని అన్నారు...

# ఎయిడ్స్ రోగులను అంటరాని వారిగా చూడవద్దు

**తలమడుగు- ప్రభాత సూర్యుడు:** ఎయిడ్స్ అంటువ్యాధి కాదు మానవుల తప్పిదం వల్లే వస్తుందని ప్రాజెక్ట్ మేనేజర్ భాను అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులందరికీ ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ప్రాజెక్టు మేనేజర్ భాను మాట్లాడుతూ గ్రామాలలో ఎయిడ్స్ వ్యాధి సోకిన వారిని అంటరాని వారిగా చూడకుండా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చూసుకునే బాధ్యత కూడా సమాజానికి ఉందని, విద్యార్థి దశ నుంచి ఎయిడ్స్ వ్యాధి సంక్రమంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ రోగుల పట్ల ప్రేమను చూపి వారు మానసికంగా ఆరోగ్యవంతులుగా మారెందుకు దోహత పడాలని సూచించారు.వీలైనంత వరకు అక్రమ సంబంధాలకు దూరంగా ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాధి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం స్టేట్ ఎయిడ్స్ సొసైటీ వారు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు, ఎన్ఎస్ఎస్ పిఓ లింగన్న, అధ్యాపకులు రమేష్, సూర్యకాంత్, పాపయ్య సచిన్ కుమార్, రమాదేవి, కృష్ణ, మహేష్, దినేష్, రవికాంత్, సొసైటీ జిఎన్ఎం రాధిక, ఓడబ్లు లలిత కళాశాల విద్యార్థులు ఉన్నారు.

# బీసీల మద్దతు బిజెపి పార్టీకే

## ఇంటింటికి ప్రచారంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేశం

**ఆసిఫాబాద్- ప్రభాత సూర్యుడు:** ఎన్నికల ప్రచారంలో భాగంగా భాజాప ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేశం మాట్లాడుతూ... బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చిన బీసీలను అనుగదొక్కాయని, బీసీల అభివృద్ధిని మర్చిపోయారని,బీసీలకు ఏనాడు రాజ్యాధికారం కల్పించలేదని, బీసీ డిక్లరేషన్ బీసీ బందు ప్రకటించలేదని, బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేయలేదని, బహుజన రాజ్యాధికారం కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని,ప్రతి నిరుపేదకు ఆవాస్ యోజన కింద సొంత ఇల్లు కట్టిస్తామని, పుట్టిన ఆడబిడ్డకు రెండు లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా ఫిక్స్ డిపాజిట్ చేపిస్తామని, ప్రతి నిరుపేదకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ద్వారా సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని, ప్రతి ఇంటిలోని వృద్ధులకు రెండు పెన్షన్లు ఇస్తామని, ఇంటర్మీడియట్ ఆ పై స్థాయి చదువులు చదువుతున్న విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు, ఎలక్ట్రానిక్ స్కూటీలు ఇస్తామని, ప్రతి పేదవానికి ఉచిత విద్య ఉచిత వైద్యం అందిస్తామని, రైతు పండించిన వరికి మద్దతు ధరగా వేయి రూపాయలు పెంచి 3100 అందిస్తామని, ప్రతి ఎకరాకు విత్తనాల కోసం 2500 ప్రతి రైతుకు ఇస్తామని,ప్రతి ఎకరాకు ప్రతి రైతుకు యూరియా డి ఏ పి సబ్సిడీలో అందిస్తున్నామని, ముందు కూడా



అందిస్తామని ప్రజలందరికీ ఆమోదయోగ్యమైనటువంటి పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలంటే ఈ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలను ఓడ గొట్టి మనకోసం మన భారతదేశం కోసం మన హిందూ సనాతన ధర్మం కోసం కాషాయ ధ్వజం కోసం పరితపిస్తున్న నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరిచి సిర్పూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ పాల్వాయ హరీష్ బాబు కు ఒక్క అవకాశం కల్పించి సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షులు ఇంగూ సాంబయ్య, తాటి వెంకటేశ్వర్లు, గ్రామ మున్నూరు కాపు కులస్తుడు సుంకరి వెంకటేష్, డెక్క పూరి గోపాల్, ధరణి సతీష్, మాలి సంఘం జిల్లా నాయకులు నికోడే అర్జున్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, వెలిశాల సాయి, కొండపర్తి గంగాధర్,దేవాజిగూడా గ్రామ పెద్దమనుషులు దాసరి సత్తయ్య సధువుల సత్తయ్య, చదువుల శంకరయ్య చదువుల తిరుపతి ఇడిదినేని శ్రీనివాస్ చదువుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ డబ్బుతో ఓటు వేయించుకొలేవు

- ఎన్నికల ప్రచారం లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీరా ఆత్మారామ్ నాయక్
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యెలాగతి సుచి

**వాంకడి - ప్రభాత సూర్యుడు:** వాంకిడి మండల కేంద్రంలో చిరు వ్యాపారులను దుకాణాలను తిరుగుతూ ప్రచారం నిర్వహించిన ఆసిఫాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీరా ఆత్మారామ్ నాయక్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్, రేషన్ కార్డ్, నౌకర్లు, నిరుద్యోగ భృతి ఏది ఇవ్వలేదు.మరి ఏమి ఇచ్చారు అని ఈ కోవ లక్ష్మి కి శ్యామ్ నాయక్ కు ప్రజలను ఓట్లు వేయాలి.అని ఎలా అడుగుతారు అని ఎద్దెవా చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు లేకుండా తెలంగాణ లో ఏ పని జరగడంలేదు. గ్రామంలో



కట్టే స్మశానం,వేసే సిమెంట్ రోడ్లు, కట్టే మోరీలు, పెట్టే లైట్లు చెట్లు ఇవన్నీ కేంద్రం ఇచ్చే డబ్బులు తప్ప కేసీఆర్ రూపాయి కూడ ఇవ్వడం లేదుని ధ్వజమెత్తారు.

పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఐదు




కిలోల కి మరో 5 కిలోలు కలిపి మోదీ ఇస్తున్నారు. కానీ కేంద్రం ఐదు కిలోలు ఇవ్వడం మొదలుపెట్టిన తర్వాత రాష్ట్రం 5 కిలోలు ఇవ్వడం బంద్ పెట్టింది.ఇప్పుడు కేవలం 5 కేజీలు మాత్రమే వస్తున్నాయి. బిజెపి అధికారంలోకి వస్తే 10 కేజీల బియ్యాన్ని అందిస్తామని అన్నారు. మీ బిడ్డను ఆపదలో అండగా ఉంటాను.మీకు తోడుగా ఉంటాను.కాలిలో ముళ్ళు గుచ్చుకుంటే పంటితో తీసేలా సేవ చేస్తాను.నన్ను గెలిపించండి. నేను గెలిస్తే న్యాయమైన పాలనా మీ చేతుల్లో ఉంచూత అన్నాడు అభివృద్ధి చెయ్యని బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నాయకులకు ఓట్లు వేయకండి అని వారు అన్నారు. ఒక్కసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి. అని కోరారు ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు క్రిష్ణ కుమారి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్,జిల్లా కార్యదర్శి రాచకొండ రాజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు వికాస్ మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్పీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం

**పెద్దపల్లి- ప్రభాత సూర్యుడు:** కెసిఆర్ దళిత వ్యతిరేకి అని, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి మండిపడ్డారు.దళితుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం వారిని చిన్న చూపు చూస్తూ,కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, రాజకీయంగా అణగతొక్కుతున్నారని ఆమె ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అణిచివేతకు గురైన వర్గాలకు విద్య,ఉద్యోగ,రాజకీయ అవకాశాలు వచ్చాయని అన్నారు.మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని దేశవ్యాప్తంగా మన్యశ్రీ కాన్షీరామ్ ఉద్యమం చేయడం వల్లే ఓబిసిలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు దక్కాయన్నారు.1989లో మొదటిసారి తను ఎంపీగా గెలిచాక నాటి వీపీ సింగ్ ప్రభుత్వం తనకు కేంద్ర మంత్రి పదవి ఇస్తానంటే మంత్రి పదవి వద్దు, మండల కమిషన్ అమలు చేయాలని వి.పి సింగ్ ప్రభుత్వం మెడలు వంచి దేశంలో మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయించామని అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కు భారతరత్నను ఇవ్వకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు.బి.ఆర్ అంబేద్కర్,మాన్యశ్రీ కాన్షీరాం చనిపోతే కనీసం సంతాపదినం ప్రకటించలేదని కాంగ్రెస్ ను ఓడించాలన్నారు.దేశంలో బీఎస్పీ అధికారంలోకి వేస్తేనే ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు సెక్టార్ లో రిజర్వేషన్లు లేవన్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు తీరని




నష్టం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్,బిజెపిల పాలనలో బహుజన వర్గాలకు న్యాయం జరగలేదన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం దక్కలేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ దళితుల పక్షాన పోరాడుతున్నట్టు బయటకు కనిపిస్తున్నా,కేసీఆర్ మాత్రం దళిత వ్యతిరేకని విమర్శించారు.రాష్ట్రంలో కేసీఆర్ నియంతలా పాలిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు.చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దళితుల పక్షపాతి అని చెప్తూనే దళిత వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై,అతని కుమారునిపై పునీత్ పై పోలీసులు అక్రమంగా తప్పుడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా ఆర్థిక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. దేశంలో లంచగొండితనం పెరిగిపోయిందని అన్నారు. భూమి లేని పేదలకు భూమి పంచి, లక్షలాదిమంది యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. తెలంగాణలో కూడా బీఎస్పీ అధికారంలోకి వస్తే అటువంటి పథకాలు అమలు చేసి బహుజన మహనీయులు కలలు కన్నా రాజ్యాన్ని నిర్మిస్తామన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215